**తెలంగాణ చరిత్ర - సాలార్‌జంగ్ సంస్కరణలు - తెలంగాణ ఆధునికీకరణ**



**అసలు పేరు** : మీర్ తురబ్ అలీ ఖాన్

**దివాన్ గా ఉన్న కాలం** : 1853 -83

**సత్కారం :** డాక్టర్ ఆఫ్ సివిల్ లా (ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ)

- ఇతను ప్రవేశపెట్టిన సంస్కరణలకు 'డైటన్' అనే బ్రిటీషు అధికారి మార్గదర్శకుడైనాడు.
- ఇతను 30 సంవత్సరాలు దివాన్ గా ముగ్గురు నిజాంల వద్ద పనిచేశాడు-
- 1) నాసిరుద్దేలా- 1853-57
- 2) అఫ్జల్ ఉద్దౌల - 1857-69
- 3)మీర్ మహబూబ్ అలీఖాన్- 1869-83

## రెవెన్యూ మరియు పాలనా సంస్కరణలు

1853కు పూర్వం రెవెన్యూ వ్యవస్థలో భూమిశిస్తు వసూలుకొరకు ఉన్న వేలంపాట లేదా కమీషన్ పద్ధతిని రద్దు చేశాడు.

## రైత్వారీ విధానం

- రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టాడు. ఈ పద్ధతిలో రైతు నేరుగా ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తాడు.

- ప్రతి 30 సం||ల కొకసారి శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశపెట్టాడు.

## కస్టమ్స్




- హైదరాబాద్ రాజ్యంలో జరిగే ఎగుమతి, దిగుమతిలపై 5% పన్ను విధించాడు.
- పన్నుల వసూలుకు 1864లో కస్టమ్స్ శాఖను ఏర్పాటు చేశారు.
- 1864లో దఫర్-ఎ-ముల్క్ అనే రాజకీయ శాఖను (బ్రిటీష్ ప్రభుత్వం, తాలూకా దార్లతో ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపడం కోసం) ఏర్పాటు చేశాడు.
- ప్రధాని ఆధీనంలో శాఖల నిర్వహణకై నలుగురు సదరుల్ మహామ్ లను (శాఖామంత్రులు) 1868లో నియమించాడు- .
- రెవెన్యూ మంత్రి - నవాబ్ ముఖరం ఉద్దెల
- న్యాయశాఖ మంత్రి - నవాబ్ బషీర్ ఉద్దాల
- పబ్లిక్ శాఖ మంత్రి - నవాబ్ షాహ జంగ్
- పోలీస్ మంత్రి - నవాబ్ షంషేర్ జంగ్
- 1865లో నూతన జిల్లాబంది వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ జీతంతో పనిచేసే అధికార్లను నియమించాడు.
- జిల్లాబందీ విధానం ప్రవేశపెట్టినపుడు నాటి నిజాం - అఫ్జలుడాలా, రెసిడెంట్ - జార్జ్ యూల్.
- దీని ప్రకారం హైద్రాబాద్ రాజ్యాన్ని 5 సుబాలు, 17 రెవెన్యూ జిల్లాలుగా విభజించినాడు.

**సుభాలు /విభాగాలు - సదర్ తాలూకాదార్ (సుబేదార్)**

**జిల్లాలు - తాలూకాదార్**

**తాలూకాలు - తహసిల్దార్**

**గ్రామాలు - పట్వా రీ**

## రెవెన్యూ బోర్డు

- ఇది 1864లో ఏర్పాటయింది.
- 1867లో రద్దై దీని స్థానంలో సదర్ మహకే -ఇ-మల్-గుజారీ (కేంద్ర రెవెన్యూశాఖ) ఏర్పాటయింది.
- 1875లో రెవిన్యూ సర్వే సెటిల్మెంట్ డిపార్ట్ మెంట్ ను ఏర్పాటు చేశాడు.

## ఆర్థిక సంస్కరణలు

- 1857లో హాలిసిక్కాను ప్రవేశపెట్టాడు. (బ్రిటీష్ రూపాయి కంటే 15% తక్కువ విలువ కలది).
- " హాలిసిక్కా చలామణికై హైద్రాబాద్ లో కేంద్ర ద్రవ్య ముద్రణాలయాన్ని ఏర్పాటు చేశారు.

## పోలీస్ సంస్కరణలు

- 1867లో రెవెన్యూ బోర్డ్ రద్దైన తరువాత రెవెన్యూశాఖ నుండి పోలీస్ వ్యవస్థను వేరు చేసి సదర్ ఉల్ మెహతమీన్ కొత్వాల్ అనే అధికారిని నియమించాడు.
- 1869లో పోలీస్ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది.
- నిజామత్ అనే పోలీస్ దళాన్ని ఏర్పాటు చేశాడు
- ప్రతి జిల్లాకు - మహాతమీన్ (పోలీస్ సూపరింటెంట్)
- తాలుకాకు - అమీన్ (ఇన్స్పెక్టర్)
- టాణాకు - జమేదార్
- చౌకీ (పోలీస్ స్టేషన్) కి - దఫేదార్లను నియమించాడు.

## న్యాయ సంస్కరణలు

- 1862లో న్యాయశాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేశాడు.
- మొదటి న్యాయశాఖామంత్రి నవాబ్ బషీర్ ఉదోలా ను నియమించాడు.
- జిల్లాస్థాయి : సివిల్ కేసుల కొరకు - మున్సిఫ్, క్రిమినల్ కేసులకు మీర్ అదాలత్ లను నియమించాడు.
- జిల్లా అధికారులపై పర్యవేక్షణకు (హైకోర్టు) మహాకాయి-ఇ-సాదర్ ఉండేది.
- హైద్రాబాద్ లో ప్రత్యేక సివిల్, క్రిమినల్ కోర్టులను ఏర్పరిచాడు.
- దివాని అదాలత్ - సివిల్ కోర్టు
- ఫౌజ్ దారీ అదాలత్ - క్రిమినల్ కోర్టుగా వ్యవహరిస్తారు.

తెలుగు adda247

## విద్యా సంస్కరణలు



- సాలార్‌జంగ్ 1854లో దారుల్-ఉల్మ్ అనే ఓరియంటల్ ప్రభుత్వ విద్యాసంస్థను స్థాపించాడు.
- 1873- మదర్సా-ఇ-ఆలియా (ప్రభువుల పిల్లల కొరకు)
- 1878 - మదర్సా -ఇ-ఐజా (రాజ కుటుంబుకుల పిల్లల కొరకు)
- 1881 - గ్లోరియా గర్ల్స్ హైస్కూల్ (మొదటి బాలికల పాఠశాల).
- 1884లో మహబూబియా కాలేజి స్థాపించబడింది.
- **నిజాం కాలేజ్:** చాదర్ ఘాట్ ఆంగ్లో వెర్నాక్యులర్ స్కూల్ మద్రాస్ యూనివర్సిటీతో సెకండ్ గ్రేడ్ కాలేజిగా గుర్తింపు పొందింది.
- 1884లో దీనిని హైద్రాబాద్ కాలేజిగా పేరు మార్చారు.
- 1887లో ఈ కాలేజీ నిజాం కాలేజిగా మార్చబడింది.
- విద్యాశాఖ పనితీరు పర్యవేక్షణకు ప్రతి విభాగానికి ముహతామిమ్స్ తాలిమత్ అనే అధికారులను నియమించాడు.

## రవాణా సంస్కరణలు

### రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థ:

- 1856-57లో హైద్రాబాద్ రాజ్యంలో మొదటగా 'ఎలక్ట్రిక్ టెలిగ్రాఫ్' సౌకర్యం కల్పించబడింది.
- 1869 సెప్టెంబర్ 8న హైద్రాబాద్ లో మొట్టమొదటి తపాల బిళ్ళను ప్రవేశపెట్టారు.
- 1866లో హైదరాబాద్-ముంబాయి-మద్రాస్ లను కలుపుతూ గ్రాండ్ పెన్సులార్ రైల్వేలైన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.
- 1874లో వాడి-సికింద్రాబాద్ మధ్య 121 మైళ్ళ దూరం రైలు మార్గం వేయబడింది.
- 1868లో హైదరాబాద్ నుండి షోలాపూర్ వరకు గ్రాండ్ టంక్ రోడను నిర్మించాడు.

## పారిశ్రామిక సంస్కరణలు

- 1856లో బ్రిటీష్ రెసిడెన్సీ అధికారి డా,, స్మిత్ వస్తు ప్రదర్శనను ఏర్పాటు చేశాడు.
- 1873లో హైదరాబాద్ లో మొదటి స్పిన్నింగ్ & వీవింగ్ బట్టల మిల్లు స్థాపించబడినది.
- 1876లో ఫిరాని ఫ్యాక్టరీ స్థాపించబడినది.

## ఇతర సంస్కరణలు

- సాలర్‌జంగ్ హైద్రాబాద్ లో సతీసహగమనమును నిషేధించాడు.
- సాలర్‌జంగ్ అలీఘర్ లో విద్యాసంస్థలు నెలకొల్పేందుకు - సర్ సయ్యద్ అహ్మద్ ఆర్థిక సహాయాన్ని అందించాడు.
- బేరార్ విషయం కోసం ఇంగ్లాండుకు వెళ్ళి విక్టోరియా మహారాణితో చర్చలు జరిపారు.
- 1883 లో కలరా వ్యాధి సోకి సాలార్‌జంగ్-1 మరణించాడు.

## 1857 సిపాయిల తిరుగుబాటు

సిపాయిల తిరుగుబాటు అధికారికంగా మీరట్ లో ప్రారంభమైన రోజు - మే 10, 1857.

తిరుగుబాటుదారుల చేత తమదేశ చక్రవర్తిగా ప్రకటింపబడినవారు - బహదూర్ షా.

## 1857 తిరుగుబాటు-హైద్రాబాద్ సంస్థానం

- 1857 తిరుగుబాటు కాలంలో హైదరాబాద్ నిజాం - అఫ్జల్ ఉదెలా.
- 1857 తిరుగుబాటు కాలంలో హైదరాబాద్ దివాన్ - సాలార్‌జంగ్-1 (మీర్ - తురబ్-అలీఖాన్).
- ఈ తిరుగుబాటు సమయంలో హైదరాబాద్ లో బ్రిటీష్ రెసిడెంట్ - కల్నల్ డేవిడ్సన్.

## ఔరంగాబాద్ అశ్వికదళాల తిరుగుబాటు:

- ఔరంగాబాద్ లో 1వ, 2వ అశ్విక దళాలు సంస్థానం వెలుపలికి వెళ్ళడానికి నిరాకరించినారు.
- ఈ అశ్వికదళాల తిరుగుబాటుకు నాయకత్వం వహించినవారు- **మీర్ ఫిదా అలీ, జమేదార్ అమీర్ ఖాన్.**
- మీర్ ఫిదా అలీనీ ఉరితీయడం జరిగింది. అమీర్ ఖాన్ పారిపోయాడు.

## బుల్దానా తిరుగుబాటు:

- బుల్దానా లో జమేదార్ చిడ్డాఖాన్ నాయకత్వంలో తిరుగుబాటు జరిగింది.
- తిరుగుబాటు అనంతరం 'చిడ్డాఖాన్' పారిపోయి హైద్రాబాద్ నగరం చేరుకొన్నాడు.
- హైద్రాబాద్ దివాన్ సాలర్‌జంగ్ 'చిట్టాఖాన్'పై 3,000 రివార్డు ప్రకటించాడు.
- తర్వాత కాలంలో సాలార్‌జంగ్ చిట్లాఖాన్ ను, అతని అనుచరులను అరెస్టుచేసి బ్రిటీష్ రెసిడెంటుకు అప్పగించినారు.
- 1857 జూలై 17న మక్కామసీదులో ప్రజలు సమావేశమై అయి 'చిట్లాఖాన్'ను విడిపించాలని తీర్మానించారు.
- చిట్లాఖానను విడిపించడానికి 'బ్రిటీష్ రెసిడెంట్' పై దాడికి సిద్ధమయ్యారు.
- బ్రిటీష్ రెసిడెంట్ పై దాడిలో రోహిల్లా సైనికులకు నాయకత్వం వహించినది - 1. తుర్రెఖాజ్ ఖాన్ 2.మౌల్విఅల్లా ఉద్దీన్.
- బ్రిటీష్ రెసిడెన్సీ దాడికి అబ్బాస్ సాహిబ్, జయగోపాలదాస్ అనేవడ్డీ వ్యాపారుల ఇండ్లను తుర్రెఖాజ్ ఖాన్ తమ స్థావరంగా ఉపయోగించుకున్నాడు.

## తుర్రేబాజ్ ఖాన్:

- తుర్రేబాజ్ ఖాన్ నాయకత్వంలోని రోహిల్లాల తిరుగుబాటుకు వ్యతిరేకంగా మేజర్ బ్రిక్స్ నాయకత్వంలోని బ్రిటీష్ సైన్యం దాడి ప్రారంభించింది.
- అప్పటి బ్రిటీష్ రెసిడెంట్ కల్నల్ డెవిడ్సన్ ఈ తిరుగుబాటును సమర్ధవంతంగా తిప్పికొట్టాడు.
- 'కుర్బాన్ అలీ' అనే ద్రోహి సమాచారంతో తుర్రేబాజ్ ఖానను 'తుప్రాన్' వద్ద చుట్టు ముట్టి కాల్చి చంపారు.

## మౌల్వి అల్లావుద్దీన్

- మౌల్వి అల్లావుద్దీన్‌ను మంగళంపల్లి వద్ద అరెస్టు చేశారు.
- మౌల్వి అల్లావుద్దీన్ కు జీవిత కారాగార శిక్ష విధించి, అండమాన్ జైలుకు తరలించారు.
- మౌల్వి అల్లావుద్దీన్ హైదరాబాద్ రాష్ట్ర తొలి రాజకీయ ఖైదీగా పేర్కొనవచ్చు. ఇతను అక్కడే 1884 లో మరణించాడు.
- రెసిడెంట్ దాడి తర్వాత కూడా అక్కడక్కడ హైద్రాబాద్ సంస్థానంలో ఈ తిరుగుబాటు కొనసాగింది.
- షోలాపూర్ లో - రాజా వెంకటప్పనాయక్
- నిర్మల్ లో - రోహిల్లా పితూరి.
- ఆదిలాబాద్ లో - రాంజీగోండ్

- కౌలాస్ లో - రంగారావు పట్వారీ.
- మాల్కేడ్, కోపాల్ ప్రాంతంలోని జమీందారులు.
- ఈ విధంగా హైద్రాబాద్ సంస్థానంలో 1857 సిపాయిల తిరుబాటు అంతం అయింది.

## 1857 తిరుగుబాటు వలన హైద్రాబాద్ సంస్థానంకు కలిగిన ప్రయోజనాలు:

- నిజాం నవాబు అఫ్జల్ ఉదెలాకు 'ది స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదునిచ్చారు.
- దివాన్ మీర్ తురబ్ అలీఖాన్ (సాలార్‌జంగ్-1)కు సాలార్‌జంగ్ బిరుదునిచ్చారు.
- నిజాం చెల్లించవలసిన 50 లక్షల రూపాయల అప్పును రద్దు చేశారు.
- నిజాం నుండి బకాయిల క్రింద తీసుకొన్న రాయచూర్, ఉస్మాన్ బాలను తిరిగి ఇచ్చివేశారు.
- నిజాం నవాబు పూర్తిగా తన పేరుతో నాణెములు ముద్రించుకునే అవకాశం కల్పించారు.

*******************************************************************



